www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 13, ఏప్రిల్ 2025 పేజీలు: 04



# చింతల హనుమాన్‌ను దర్శించుకున్న ఎస్పీ గిరిధర్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ ఆలయంలో శనివారం ఇలా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక పూజలు చేశారు. హిందూ వాహిని, బజరంగ్ దళ్ నేతృత్వంలో జరిపే శోభాయాత్రకు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. కుల మతాలకు అతీతంగా సాంప్రదాయ నృత్యాలతో శోభాయాత్ర జరుపుకోవాలని సూచించారు. శోభాయాత్ర నిర్వాహకులు, ఆంజనేయ స్వామి భక్తులతో పాటు అదనపు ఎస్పి వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సిసిఎస్ సిఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్

మిగతా 3లో..





# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

పెద్దమందడి, (నేటి ఫోకస్ న్యూస్):

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తి స్థాయిలో కొనుగోలు చెయ్యాలని వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వెల్టూరు, చిలకటోనిపల్లిలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు.

వివరాలు 02లో..

# ఐకెపి సెంటర్లలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలి



- సిరిపిఉరం తాగునీటి సమస్యపరిష్కరిస్తా
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడి

జనగామ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 12:

రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని

మిగతా 3లో..



